## అలెగ్జాండర్ డ్యూమా

# నల్లని పువ్వు




అనువాదం : కె.బి.గోపాలం

# నల్లని పువ్వు

(నవల)

రచన

అలెగ్జాండర్ డ్యూమా

అనువాదం

కె.బి.గోపాలం

క్రియేటివ్‌లింక్స్ పబ్లికేషన్స్
హైదరాబాద్-44

# 1
# జనం – వినయం

అది ఆగస్టు 20వ తేదీ 1672. హేగ్ నగరం ఎప్పటిలాగే ప్రతినిత్యమూ ఆదివారమే అని నమ్మకం కలిగేలాగ శుభ్రంగానూ తళతళలాడుతూ ఉంది. చల్లని నీడను ఇచ్చే పార్కులు, వాటిలో పొడుగాటి చెట్లు, పక్కనే పాతకాలపు భవనాలు, పెద్ద అద్దాలలాగ తళతళలాడుతున్న కాలువలు, వాటిలో కదిలిపోతూ కనిపించే పాతకాలపు భవనాల పై నిర్మాణాలు అన్నీ కలిసి ఆ ఏడు సమీకృత ప్రాంతాల రాజధాని హేగ్ నగరం ఈనాడు మాత్రం వీధి వీధిలో నలుపు, ఎరుపు కలిసిన ప్రవాహాలు రొప్పుతూ, రోజుతూ ముందుకు సాగుతున్న మనుషులతో నిండి ఉంది. ఆ జనం చేతుల్లో కత్తులున్నాయి. భుజాల మీద తుపాకులున్నాయి. కొందరివద్ద కర్రలున్నాయి. వాళ్లందరూ కలిసి భయంకరమయిన బుయిటెన్ హాఫ్ కారాగారంవేపు దూసుకుపోతున్నారు. కటకటకటాల కిటికీలున్న ఆ జెయిలులో గ్రాండ్ పెన్షనరీ ఆఫ్ హాలాండ్ గారి తమ్ముడు కార్నేలియస్ డి విట్ బందీగా ఉన్నాడు.

ఆ కాలపు చరిత్ర, ప్రధానంగా మన కథ మొదలయిన ఆ సంవత్సరం చాలా ముఖ్యమయినది. ఇందాక మనం చెప్పుకున్న రెండు పేర్లకు ఆ చరిత్రలో గొప్ప భాగం ఉన్నది. ఆ వివరాలన్నీ తెలియాలంటే మనం కాస్త ఓపికగా కొంతదూరం చదవవలసి ఉంటుంది. ఇదంతా అనవసరం అనిపించవచ్చు. అందుకే చదువరులకు ముందే విన్నవించుకుంటున్నాము. – మిత్రమా! మేము మీకు రుణపడి ఉన్నాము. ఈ రచన ద్వారా మేము మీకు చక్కని సరదాను మాత్రమే పంచదలుచుకున్నాము. వీలయినంత వరకు మా మాటను నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తాము. – కథను సరిగా అర్థం చేసుకోవాలంటే

తెలుసుకోవలసిన కొన్ని విషయాలలాగే ఇచ్చిన ఈ వివరణ కూడా తప్పనిసరిగా వచ్చింది. చరిత్ర అంటేనే ఆ రకంగా ఉంటుంది మరి.

కార్నేలియస్ తమ స్వంత ఊరయిన డార్ట్‌కు ఒకప్పుడు నగరాధికారిగా ఉండేవాడు, డైక్స్ సంరక్షకుడిగాను, హాలాండ్ రాజ్యపు అసెంబ్లీలో సభ్యుడిగాను ఉండేవాడు. అతనికిప్పుడు నలభయి తొమ్మిది సంవత్సరాల వయస్సు. అయితే దేశపు ప్రజలు మాత్రం జాన్ డి విట్ అనే హాలాండ్ గ్రాండ్ పెన్షనరీలాంటి ప్రభుత్వాధికారుల విషయంలో విసిగిపోయారు. ఉన్నట్టుండి వాళ్లందరికీ రద్దయిన రాజ్యపాలన వ్యవస్థ మీద విపరీతమయిన అభిమానం పుట్టుకువచ్చింది. జాన్ డి విట్ ఒక 'శాశ్వత శాసనం' ద్వారా సమీకృత ప్రాంతాల మీద కొత్త పద్ధతిని రుద్దాడు.

ప్రజల ఆలోచనా ధోరణి ఎటుపడితే అటు పోతుంది. ఒక విషయానికి, వ్యక్తికి మధ్యన తేడాను తెలుసుకోదు. ప్రజలకు ప్రభుత్వం అంటే కేవలం డి విట్ సోదరులు అనే ఇద్దరు హాలాండ్ రోమన్‌లు మాత్రమే కనిపించారు. వాళ్ల మీద అందరికీ ఆలోచనలు పెరిగాయి. ప్రిన్స్ విలియమ్ ఆఫ్ ఆరెంజ్ ప్రభుత్వానికి రావడం గురించి ప్రజలలో అభిప్రాయాలు వేరుగా ఉన్నాయి.

డి విట్ సోదరులు మాత్రం పదునాల్గవ లూయీ ప్రభువుకు దగ్గర వాళ్లు. ఆయన ప్రభావం మొత్తం యూరోపులోనూ కనబడుతుంది. ఆయనకున్న ధనబలం కారణంగా హాలాండ్ మీద కూడా ఆ ప్రభావం కనబడుతుంది. గడచిన మూడు నెలల కాలంలో సమీకృత ప్రాంతాలు ప్రభువు ముందు మోకరిల్లవలసి వచ్చింది.

14వ లూయీ చాలాకాలంగా డచ్చి వారికి శత్రువు. వాళ్లంతా మరి ఆయనను అవమానపరిచే లాగ ఎన్నో చేశారు. అయితే వాళ్లు ఫ్రెంచ్ కాందిశీకుల ద్వారా తమ విషాన్ని వెళ్లగక్కారు. ఈ రకంగా డి విట్ సోదరులకు కష్టాలు రెండు రకాలుగా ఎదురయ్యాయి. ఒకవేపు దేశ ప్రజల జాతీయత, మరొకవేపు ఓడి తల ఒగ్గిన వారి అవమానభారం. ఏదో ఒక రకంగా కొత్త ప్రభువు తమకు మంచి చేస్తాడని ప్రజలు నమ్ముతున్నట్టు ఉన్నారు.

కొత్త ప్రభువు రాజకీయ రంగం మీదికి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. లూయీ ప్రభువుతో సరితూగాలని కూడా అనుకుంటున్నాడు. రెండవ విలియమ్

# 3
# జాన్ డి విట్ శిష్యుడు

బుయిటెన్‌హాఫ్ ముందు మైదానంలో చేరిన ప్రజల గోల ఇరువురి సోదరులకు వ్యతిరేకంగా మరీమరీ పెరిగిపోతున్నది. దానితో జాన్ డి విట్ తన తమ్ముడితో త్వరగా వెళ్లిపోవాలనుకున్నాడు. టిల్లీ ఆశ్విక దళాలను ఉపసంహరించడానికి గాను కొంతమంది ఆజ్ఞల కోసం టౌన్‌హాలుకు వెళ్లిన సంగతి తెలియవచ్చింది.

బుయిటెన్‌హాఫ్ నుంచి హూగ్ స్ట్రాట్ అనే ప్రధానవీధికి మరీ దూరంలేదు. ఒక కొత్త మనిషి సంఘటన మొదలయినప్పటినుంచి జరుగుతున్న ప్రతి అంశాన్ని విపరీతమయిన ఆసక్తితో చూస్తున్నాడు. టౌన్‌హాలు వేపు ప్రజలందరూ కలిసి వెళుతుంటే ఏం జరుగుతుందోనన్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు వినాలనుకుంటున్నాడు.

ఈ ఆగంతకుడు చాలా చిన్నవయసు వాడు. ఇరవయిరెండు లేదా ఇరవయి మూడు కన్నా వయసు ఎక్కువ ఉండదు. అతనిలో ఏరకంగానూ గొప్ప శక్తి కనిపించడం లేదు. తన సంగతి బయట పడకూడదని అతను చేసే ప్రయత్నాలకు గట్టి కారణాలు ఉన్నట్టే ఉన్నాయి. విలువయిన సన్నని ఫ్రిసియన్ లినన్ గుడ్డతో అతను ముఖాన్ని కప్పుకున్నాడు. దానితో అతను మాటిమాటికీ నుదుటిమీద, మండుతున్న పెదవుల మీద తుడుచుకుంటున్నాడు.

వేటాడే పక్షిలాంటి తీవ్రమయిన కళ్లు, సన్నగా కోసుదీరిన ముక్కు, అందంగా గీసినట్టున్న నోరు, అతను ఆ నోటిని ఎప్పుడూ తెరిచి పెట్టే ఉన్నాడు కనుక అదేదో మాయని గాయం అంచులలాగ కనబడుతున్నది. మొత్తానికి ఆ మనిషి లవాటర్‌కు దొరికి ఉంటే, లవాటర్ ఇతను ఉన్న సమయానికి బతికి ఉంటే, శరీర నిర్మాణం గురించి పరిశోధించడానికి చక్కని నమూనా దొరికి ఉండేది.

'విజేత ఆకారానికి, సముద్రపు దొంగ ఆకారానికి మధ్యన తేడా ఏమి ఉంటుంది?' అన్నారు మన ప్రాచీనులు. తేడా గరుడ పక్షికి, గద్దకు మధ్యన ఉన్నట్టే. ప్రశాంతత, ప్రళయం మధ్యన తేడా.

ఇక ఆ మామూలు శరీరం, రోగం పడ్డట్టు పలచగా ఉంది. అయినా ఆ కొత్త మనిషి అనుమానంగా తిరుగుతున్న ఒక యజమానిలాగ తరచి చూస్తూ కదులుతున్నాడు. అతను ప్రశాంతత లేని దొంగను తలపిస్తున్నాడు. ఒక పోలీసు అధికారి అతగాడిని చూస్తే తప్పకుండా ఆ నిర్ణయానికే వచ్చి ఉండేవాడు. తనను తాను బయట పెట్టుకోకుండా ఉండాలని అతను చేసే ప్రయత్నం అలాగుంది మరి.

అతని దుస్తులు మామూలుగా ఉన్నాయి. ఆయుధం కూడా ఏదీ లేదు. చేతులు సన్నగా, పొడుగ్గా ఉన్నాయి. ఆ చేతులు పాడిబారి ఉన్నాయి. రాజరికం తాలూకు తెలుపు, నాజూకుదనం వాటిలో కనిపిస్తున్నది. అతను ఒక అధికారి భుజం మీద వాలి నిలబడి ఉన్నాడు. అధికారి మాత్రం చేతిని కత్తిమీద ఉంచి బుయిటెన్‌హోఫ్ దృశ్యాన్ని కుతూహలంగా చూస్తున్నాడు. సైనికాధికారికి ఉండ వలసిన సహజమయిన లక్షణమది. అంతలోనే అతడిని తోడుగా ఉన్న మనిషి పక్కకు లాగాడు.

ప్రధానవీధి కూడలిలోకి వాళ్లు వచ్చారు. చామనచాయ ముఖం మనిషి తనతోటి మనిషిని ఒకదాపు వెనక్కి నెట్టాడు. అక్కడినుంచి ఇద్దరూ టౌన్‌హాలు బాల్కనీవేపు చూడసాగారు.

ప్రజలు క్రూరంగా అరుస్తున్నారు. అంతలో టౌన్‌హాలు కిటికీ తెరుచుకున్నది. అక్కడ ఒక మనిషి కనిపించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడసాగాడు.

'బాల్కనీలో నిలుచున్నది ఎవరు?' వక్తవేపు తేరిపార చూస్తూ యువకుడు అడిగాడు.

'అతను డిప్యూటీ, పేరు బొవెల్ట్' అన్నాడు అధికారి.

'అతను ఎలాంటి వాడు? నీకు ఏమయినా తెలుసా?'

'గౌరవంగల మనిషి, కనీసం నా దృష్టిలో'

యువకుని ముఖంలో ఆ మాటలు విన్న తరువాత ఒక వింత నిరాశ

# 5

# పువ్వుల ప్రేమికుడు – పొరుగు మనిషి

ఒకవేపు హేగ్ నగరంలోని ప్రజలంతా కలిసి జాన్, కార్నేలియస్ డి విట్ సోదరుల శరీరాలను ముక్కలుగా కోస్తున్నారు. మరొకవేపు విలియమ్ ఆఫ్ ఆరెంజ్ తన శత్రువులిద్దరూ శాశ్వతంగా సమసిపోయారని స్థిరం చేసుకున్న తరువాత లైడెన్ దారిలో గుర్రంమీద దౌడు తీస్తున్నాడు. వెనుక కాప్టెన్ వాన్ డేకెన్ ఉన్నాడు. అతనికి ప్రభువు వెంట ప్రేమగా వెళ్లడం ఎంతమాత్రం ఇష్టం లేకుండా ఉంది. ఇక మరోవేపు నమ్మినబంటు క్రేక్ ఒక మంచి గుర్రంమీద, జరిగిన దారుణ సంఘటనలను గురించి ఎటువంటి సమాచారం లేకుండా తన దారిన వెళుతున్నాడు. నగరం పొలిమేరలను దాటి పక్కనున్న పల్లె ప్రాంతాలకు చేరుకున్నాడు.

ఇక అపాయం లేదనుకుని అతను అనుమానాలకు తావివ్వకుండా తన గుర్రాన్ని ఒక గుర్రపు శాలలో వదిలేసి ప్రయణాన్ని కాలువమీది నావలలో కొనసాగించాడు. కొండలమీది గాలి మరలు తిరుగుతూ ఉండగా వాటి కిందనుండే అందమయిన నగరం డార్ట్‌కు చేరుకునే ప్రయత్నంలో అతను సాగుతున్నాడు. త్వరలోనే అతనికి అక్కడి ఎర్రని ఇటుకతో కట్టిన ఇళ్లు, వాటిమీద పూసిన తెల్లని చారలు కనిపించాయి. నీటి ప్రవాహం పక్కనే ఉన్న ఆ భవనాల బాల్కనీలు కనిపించాయి. వాటిలోని పట్టు పరదాలు కనిపించాయి. వాటిమీది బంగారు పువ్వులు కనిపించాయి. ఆ పట్టు భారతదేశం, చైనాలనుంచి వచ్చినది. ఆ వరుసల పక్కనే నదిలో ఈల్ చేపలను పట్టేవారు కాపుకాసి ఉన్నారు. ఇళ్లలోనుంచి నదిలోకి విసిరేసే తిండి పదార్థాల కోసం చేపలు వచ్చేస్తాయి. అప్పుడు వాటిని పట్టు కుంటారు.

బోటుమీద నిలబడి ఉన్న క్రేక్ గాలిమరల రెక్కలను గమనిస్తున్నాడు. కొండవాలుమీద వాటితోబాటే ఎర్రని గులాబీరంగులోని ఇళ్లు కనిపిస్తున్నాయి. అతను ఆ ప్రాంతాలలోకే వెళ్లాలి. ఇళ్లు పక్కనే ఉన్న పోప్‌లార్ చెట్ల పసుపురంగు ఆకులలో కలిసిపోయి కనిపిస్తున్నాయి. ఇంకా వెనుక బాగా ఎత్తున్న ఎల్మ్ చెట్లు వెనుక వేలాడేసిన పరదాలలాగ ఉన్నాయి. అక్కడ ఒక మహాభవనం ఉంది. దాని మీద పడిన ఎండ గరాటులో పడినట్టు లోపలికి చేరి వెచ్చదనాన్ని ఇస్తుంది. కప్పుకున్న మంచుపొరను చించుతుంది. అయినా నదిమీదనుంచి వచ్చే గాలి కారణంగా ప్రతి ఉదయం, సాయంత్రం మంచు తెరలుతెరలుగా రానే వస్తుంది.

నగరంలోని రద్దీలో క్రేక్ ఎవరూ గమనించకుండా ముందుకు నడుస్తున్నాడు. ఇప్పటివరకు వర్ణించిన ఇంటివేపు అడుగులు వేస్తున్నాడు. ఆ భవనం తెల్లగాను, శుభ్రంగాను ఉంది. దాని ప్రతిమూలమూలలను శుభ్రపరిచి మైనం పూసినట్టు ఉంది. అదంతా ఆనంద వాతావరణంగా కనబడుతున్నది.

అక్కడ ఉండే ఆనంద జీవి పేరు డాక్టర్ ఫన్ బేర్ల్. అతను కార్నేలియస్ డి విట్‌కు దైవపుత్రుడు. పుట్టినప్పటినుండి అదే భవనంలో ఉన్నాడు. అక్కడే అతని తాత, తండ్రి కూడా తమ వ్యాపారాన్ని కొనసాగించారు. వాళ్లు కూడా డార్ట్ నగరంలోనే పుట్టి పెరిగారు.

మైన్‌హీర్ ఫన్ బేర్ల్, అంటే తండ్రి భారతదేశంతో వ్యాపారం చేసి లక్షల గిల్డర్‌లు సమకూర్చుకున్నాడు. తండ్రి మరణకాలానికి మైన్‌హీర్ ఫన్ బేర్ల్, అంటే కుమారుడు వాటన్నిటికి వారసుడయ్యాడు. నాణాలలో కొన్నిటిమీద 1640 నాటి గుర్తులున్నాయి. కొన్నిటిమీద 1610 నాటి గుర్తులున్నాయి. అవి తండ్రిగారివి, తాతగారివి అని తెలిసిపోతున్నది. అయినా ఇక్కడ పాఠక మహాశయులకు తెలియజేయవలసిన అంశం ఒకటి ఉంది. ఈ మూడు, నాలుగు లక్షల గిల్డర్ బంగారు నాణాలు కేవలం నిత్యం ఖర్చులకోసం మాత్రమే. నిజానికి కార్నేలియస్ ఫన్ బేర్ల్ అనే మన ఈ కథానాయకుడు మరెంతో ఆస్తిగలవాడు. అతనికి స్థిరాస్తుల కారణంగా ప్రతి సంవత్సరము సుమారు పదివేల నాణాల ఆదాయం అందుతూనే ఉంటుంది.

కార్నేలియస్ తండ్రిగారయిన ఆ మహాపౌరుడు శాశ్వతత్వంలోకి జారు

# 7
# ఆనంద మానవునికి దురదృష్టం

కార్నేలియస్ డి విట్ తన కుటుంబ వ్యవహారాలను చక్కబెట్టిన తరువాత తన దైవపుత్రుడు కార్నేలియస్ ఫన్ బేర్ల్ ఇంటికి చేరుకున్నాడు. అది 1672 సంవత్సరంలోని జనవరి మాసంలో ఒకానొక సాయంత్రం.

డి విట్ పువ్వులను పెంచే మనిషి కాదు. కళాకారుడు అంతకన్నా కాదు. అయినప్పటికీ, స్టూడియోనుంచి మొదలు గ్రీన్‌హౌజ్ దాకా మొత్తం తిరిగి చిత్తర్వులనుంచి మొదలు పువ్వుల దాకా అన్నింటినీ పరీక్షగా చూస్తూ తిరిగాడు. దైవపుత్రుడు సెవెన్ ప్రావిన్సెస్ అనే యుద్ధనౌకలో సౌత్‌వాల్డ్ బేలో జరిగిన యుద్ధంకాలంలో తనతో వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశాడు. ఒక తండ్రి తన కుమారునిమీద చూపించే వాత్సల్యభావంతో ఆయన ఫన్ బేర్ల్ దాచుకున్న నిధులను పరిశీలించాడు. అక్కడ కుతుహలంతో చూడవచ్చిన ఒక గుంపు తయారయ్యింది. ఆనంద మానవుని ఇంటిముందు వారికి అక్కడి మనుషులమీద గౌరవం ఎంతో ఉంది.

జరుగుతున్న తతంగం కారణంగా బాక్స్‌టెల్‌కు కూడా కుతుహలం పెరిగింది. సరిగ్గా ఆ సమయానికి అతను మంటపక్కన కూచుని తింటున్నాడు. ఏం జరుగుతున్నదో అడిగాడు. కలకలం వెనుక కారణం తెలిసింది. అతను వెంటనే తన పరిశీలన స్థానంలోకి ఎక్కి చేరుకున్నాడు. అక్కడ చలిగా ఉంది. అయినా అతను సర్దుకుని కూచుని దుర్భిణిని కంటికి చేర్చుకున్నాడు.

1671 ఆకురాలు కాలం నుంచి ఆ టెలిస్కోప్ అతనికి గొప్ప సేవ చేసింది కానీ అది గొప్పగా కనిపించలేదు. టులిప్ పువ్వులు తూర్పు దేశాల ఆడపడుచుల లాగే చలిని ఇష్టపడేవి కావు. ఆ సమయంలో అవి బయట కనిపించవు. వాటిని

ఇంటిలోపల ఉంచాలి. అందమయిన అంచెలలో వాటిని వెచ్చని వాతావరణంలో పెట్టి వేడిమిని కూడా అందించాలి. కనుకనే ఫన్ బేర్ల్ చలికాలం మొత్తం తన పరిశోధనశాలలోనే గడుపుతాడు. అక్కడే అతని పుస్తకాలు, చిత్తర్వులు కూడా ఉంటాయి. ఆ కాలంలో అతను పువ్వుల దుంపలు, బల్బులు ఉండే గదిలోకి అప్పుడప్పుడుగానీ వెళ్లడు. అక్కడి గాజు కిటికీలు తెరిచి గదిలోకి కొంత ఎండను రానివ్వాలనకుంటే మాత్రమే ఆ పని జరుగుతుంది.

మనం మాట్లాడుకుంటున్న ఆ సాయంత్రం సమయంలో ఇద్దరు కార్నేలియస్‌లు కలిసి ఇల్లంతా తిరిగారు. వారి వెంటనే పని మనుషులంతా పరుగులు పెడుతున్నారు. అదే సమయంలో డి విట్ గొంతు తగ్గించి ఫన్ బేర్ల్‌తో ఒక మాట అన్నాడు.

'నాయనా, వీళ్లందర్నీ పంపించేయి, కొన్ని నిమిషాల పాటు మనం ఒంటరిగా ఉండాలి.'

చిన్న కార్నేలియస్ వినయంగా తల వంచాడు. అప్పుడు గొంతు పెంచి 'అయ్యా, తమరిక నా డ్రై రూమ్‌ను చూడడానికి వస్తారా?' అన్నాడు.

డ్రై రూమ్ అనే ఆ గది ఒక మందిరం. అందులోని అంతరాళం. టులిప్ పువ్వులను అభిమానించే వారికి అది గర్భగుడి. అక్కడికి మరెవ్వరికీ ప్రవేశం లేదు.

అతని సేవకులలో ఎవరికీ ఆ గదిలో కాలుమోపే ధైర్యం లేదు. చిన్నప్పటి నుంచి నర్సుగా తనను పెంచిన ఫ్రిసియన్ ముసలమ్మ మాత్రమే చీపురుతో ఆ గదిలోకి రావడానికి కార్నేలియస్ అనుమతి ఇస్తాడు. పువ్వులను పెంచడం మొదలయినప్పటి నుంచి ఆమె ఆ రకంగా సేవలు అందిస్తూనే ఉన్నది.

అందుకే ఆ గది గురించిన ప్రస్తావన రాగానే దీపాలు పట్టుకుని ముందు నడుస్తున్న పనివాళ్లు కూడా గౌరవంగా వెనుకకు తగ్గారు. కార్నేలియస్ ఒక కొవ్వొత్తిని ఒక సేవకుని నుంచి అందుకున్నాడు. ముందు నడుస్తూ దైవపితరునికి దారి చూపించాడు. అక్కడ ఉన్న ఒక గాజు తలుపుల అల్మారావేపు బాక్స్‌టెల్ తన టెలిస్కోప్‌ను అదే పనిగా సారించి ఓపికగా చూస్తున్నాడు.

అసూయతో రగులుతున్న ఆ గూఢచారి ఆ సమయంలో మరింత తీవ్రంగా

# 9
# ఇంటి గది

బుయిటెన్‌హోఫ్‌లో బందిఖానాలోకి ఫన్ బేర్ల్ చేరేసరికి అర్ధరాత్రి అయ్యింది.

రోజా ముందు అనుకున్నట్టే జరిగింది. కార్నేలియస్ డి విట్ ఉన్న గది ఖాళీగా కనిపించిన తరువాత ప్రజల కోపం మరీ పెరిగింది. గ్రైఫస్ కనుక ఆ పిచ్చివాళ్ల చేతికి చిక్కి ఉంటే బందీకి బదులు అతని ప్రాణం పోయి ఉండేది.

కానీ ప్రజల కోపమంతా ఇద్దరు సోదరుల మీద తగినంతగానే చూపించే అవకాశం దొరికింది. హంతకులు వారిని పట్టేసుకున్నారు. విలియమ్ అనే దుర్మార్గుడు ముందు జాగ్రత్తగా నగరం ద్వారాలన్నింటినీ మూయించి ఉంచిన కారణంగా ప్రజల పని మరింత సులువయింది.

ఆ తరువాత కొంతకాలం ప్రశాంతత నెలకొన్నది. బందిఖానా మొత్తం ఖాళీగా ఉంది. అదే అదను అనుకొని రోజా తాను దాగున్న చోటునుంచి బయటకు వచ్చింది. జెయిలులో ఒక్క ప్రాణి కూడా లేదు. టోల్–హేక్‌లో మారణకాండ జరుగుతూ ఉంటే ఎవరు మాత్రం జెయిలులో ఉంటారు?

ధైర్యంగల కూతురు రోజా వెంట గ్రైఫస్ కూడా వణుకుతూ వెలికి వచ్చాడు. వాళ్లు వెళ్లి వీలయినంత వరకు పెద్ద ద్వారాన్ని మూసేశారు. అది నిజానికి సగం పాడయింది. ద్వారం గుండా ఒక పెనుతుఫాను లోపలికి వచ్చిందని సులభంగానే అర్థమవుతున్నది.

నాలుగు గంటల ప్రాంతంలో మళ్లీ చప్పుళ్లు మొదలయ్యాయి. అయితే గ్రైఫస్‌కు, అతని కూతురికి అవి భయం కలిగించేవిగా లేవు. జనం రెండు శవాలను లాక్కువస్తున్నారు. వాటిని తెచ్చి ఉరికొయ్యల మీదకు చేర్చారు. సాధారణంగా మరణశిక్షలు అక్కడే అమలవుతాయి.

రోజా వెళ్లి దాక్కున్నది. అది భయంతో కాదు, జరగబోతున్న ఘోరాన్ని చూడకూడదని మాత్రమే.

మధ్యరాత్రి సమయానికి మనుషులు మళ్లీ జెయిలు గేటుమీద తట్టారు. నిజానికి గేటుకన్నా ముందు ఒక కంచె కూడా ఉంది. అక్కడికి వాళ్లు తెస్తున్నది మరెవరో కాదు, కార్నేలియస్ ఫన్ బేర్లను.

కొత్త బందీని జెయిలర్ గమనించాడు. కాగితాల ద్వారా బందీపేరు, వివరాలు తెలిశాయి. అతని ముఖంమీద ఒక చిరునవ్వు కదలాడింది.

'కార్నేలియస్ డి విట్ గారి దైవపుత్రుడట! సరే మరి, అబ్బాయి మీ ఇంటి గది ఇక్కడ సిద్ధంగా ఉంది. దాన్నే మీకు ఏర్పాటు చేస్తాం.'

ఆ మాటలు విన్న ఆరెంజ్ వర్గం మనిషి అదేదో చమత్కారం అన్నట్టు నవ్వాడు. కార్నేలియస్‌ను ఆ గది వేపు నడిపించసాగాడు. సరిగ్గా ఆ ఉదయాననే దేశబహిష్కరణ అంటూ కార్నేలియస్ డి విట్ ఆ గది నుంచి బయలుదేరాడు. ఆ మాటకు తాత్త్వికులు చెప్పే అర్థాలు మరొక రకంగా ఉంటాయి. తిరుగుబాటు కాలంలో వాటి అర్థం, విధానాల పరమార్థం పూర్తిగా మారిపోతాయి. 'కేవలం మరణించిన వారు మాత్రమే మరల తిరిగి రారు'.

పువ్వుల ప్రేమికుడు నిరాశగా ఆ గదికి చేరడానికి నడుస్తున్నప్పుడు ఒక కుక్క మొరుగుడు తప్ప మరేది వినిపించలేదు. అందమయిన ఒక అమ్మాయి ముఖం తప్ప, మరేదీ కనిపించలేదు.

కుక్క గోడలోని ఒక మూలనుంచి వేగంగా ముందుకు వచ్చింది. దాని మెడలోని బరువయిన గొలుసు ఆడుతుండగా అది కార్నేలియస్ చుట్టూ తిరిగి వాసన చూచింది. నిజంగా అతనిమీదకు దూకమని చెప్పినప్పుడు అతడిని గుర్తు పట్టాలన్నట్టుగా ఉంది కుక్క పద్ధతి.

ఇక అమ్మాయి, ఒకవేపు బందీ మెట్లు ఎక్కుండగా, తన గది ద్వారం ముందు కనిపించింది. ఆ ద్వారం మెట్ల పక్కనే ఉంది. ఆమె కుడిచేతిలో ఒక దీపం ఉంది. దాని వెలుగులో ఆమె వెలుగుతున్న ముఖం కనిపించింది. అందమయిన బంగారు రంగు తల జుట్టు కూడా కనిపించింది. ఎడమచేతితో ఆమె తన దుస్తులను పట్టుకుని ఉంది. అనుకోకుండా ఫన్ బేర్ల్ రావడంతో

# 12
# మరణశిక్ష

కార్నేలియస్ కనీసం మూడు వందల అడుగులు కూడా నడవవలసిన అవసరం రాలేదు. అతను వధ్య స్థానానికి చేరుకున్నాడు. అక్కడి మెట్ల దిగువన నిలబడ్డ కుక్క కార్నేలియస్‌ను చూచింది. ఆ మొరటు కుక్క కళ్లలో కార్నేలియస్‌కు మాత్రం దయలాంటిది ఏదో కనిపించింది. కుక్కకు బందీల గురించి అర్థ మవుతుందేమో! అది విడుదలయి వెళ్లే వారిని కరుస్తుందేమో!

బందిఖానా నుంచి వధ్యశిల వరకు దూరం తక్కువగా ఉందేమో కానీ, అక్కడ చేరి ఆసక్తిగా చూస్తున్న ప్రజలు మాత్రం తక్కువగా లేరు. మూడు రోజుల క్రితం తాము చేసిన రక్తపాతానికి సంతృప్తి పడకుండా వాళ్లంతా మరొక బలిని కోరుకుంటూ అక్కడికి చేరుకున్నారు. కార్నేలియస్ కనిపించిన వెంటనే ఆ వీధి మొత్తంలో కలవరం మొదలయింది. ప్రాంతమంతటా ప్రజలు నిండి గోలగా మాట్లాడుకుంటున్నారు. ఎన్నో నదులు కలుస్తున్న ఒక సంగమ స్థలంలో ఉన్న దీవిలాగ కనిపించింది వధ్యశిల. అరుపులు, మూలుగులు, గోల మధ్యన అవేవీ పట్టకుండా తన ఆలోచనలలో మునిగి కదులుతున్నాడు కార్నేలియస్. ఆ చివరి సమయంలో అతను దేనిగురించి ఆలోచిస్తున్నాడు? తన శత్రువులను గురించి కాదు. న్యాయనిర్ణేతలను గురించి కాదు. శిక్షలను అమలు చేసే వారిని గురించీ కాదు.

అతను పువ్వులను గురించి ఆలోచిస్తున్నాడు. స్వర్గానికి చేరిన తరువాత అటు సిలోన్, ఇటు బెంగాల్ లేదా మరొకచోట పెరిగే పువ్వులను అతను చూడగలుగుతాడు. డి విట్ సోదరులను హత్య చేసిన ఈ భూమిని కూడా చూస్తాడు. రాజకీయం గురించి పట్టించుకున్నందుకు వాళ్లను చంపారు. పువ్వుల

గురించి మరీ పట్టించుకున్నందుకు ప్రస్తుతం తనను చంపుతున్నారు.

'గొడ్డలి ఒక్కసారిగా పడుతుంది. ఇక నా అందమయిన కల నిజం కావడం మొదలవుతుంది' అనుకున్నాడు ఆ తాత్త్వికుడు. కానీ తలారి రెండు సార్లు గొడ్డలిని వాడవలసి వస్తుందేమో! అలా ఇంతకుముందు కొన్నిసార్లు జరిగింది.

అయినా అవేవీపట్టకుండా ఫన్ బేర్ల్ వధ్యశిలమీదికి ఎక్కి చేరుకున్నాడు. అతను జాన్, కార్నేలియస్ డి విట్‌లను గురించి ఒక్క క్షణం ఆలోచించాడు. మోకాళ్ల మీద వంగి కూచున్నాడు. ప్రార్థనలు చేశాడు. శిల మీద తన తలను వంచి, కళ్లు తెరుచుకుని ఉంటే, బుయిటెన్‌హాఫ్ కిటికీలు కనిపిస్తూ ఉంటాయని కూడా అనుకున్నాడు.

కొంతకాలానికి ఆ ఘాతుక క్షణం రానేవచ్చింది. కార్నేలియస్, చల్లగా ఉన్న వధ్యశిల మీదకు చిబుకం ఆనించాడు. అనుకోకుండానే అతని కళ్లు మూసుకున్నాయి. మెడమీద త్వరలోనే వేటుపడనున్నది.

వధ్యశిల ప్రాంతంమీద మెరుపులాగ ఒక వెలుగు కనిపించింది. తలారి ఎత్తిన కత్తి కారణంగా వచ్చిన వెలుగు అది.

ఫన్ బేర్ల్ చివరిసారిగా నల్లని టులిప్‌కు వీడ్కోలు పలికాడు. మరో ప్రపంచంలో మరేవో రంగులు, వెలుగులలో తిరిగి మేలుకుంటాను అనుకున్నాడు.

అతని మెడమీద మూడుసార్లు గాలివాటు తగిలింది. కానీ ఆశ్చర్యం! నొప్పి అసలే లేదు.

ఆకాశం రంగు మారలేదు. చుట్టూ ఉన్న ప్రపంచం కూడా మారలేదని అతనికి కనిపించింది.

అంతలో చటుక్కున మెత్తని చేతులు అతడిని పట్టుకున్నాయి. అతడిని లేపి నిలబెట్టాయి. అతను మాత్రం కొంచెంగా వణుకుతున్నాడు.

అతను చుట్టూ చూచాడు. పక్కన ఎవరో ఉన్నారు. ఒక రాజపత్రం చేతిలో పట్టుకుని చదువుతున్నాడతను. దానిమీద ఎర్రని లక్కముద్ర ఉన్నది.

అదే సూర్యుడు పేలవమయిన పసుపుకాంతితో వెలుగుతున్నాడు. బుయిటెన్‌హాఫ్ చువ్వల కిటికీలు కూడా అతనికి కనిపించాయి.

అయితే ప్రజలు ఎవరూ అరవడం లేదు. మెరుపుతాకిడి తగిలినట్టు అందరూ

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Nallani+Puvvu

* * *